ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 04 | డిసెంబరు, 2025 | పేజీలు :08

## తప్పిదాలు, పొరపాట్లకు తావివ్వొద్దు



వివరాలు మెయిన్‌లో...

# శతృత్వం అవసరమా?



### ఓటర్ల మనోగతం..

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల రాజకీయాల్లో సంవత్సరాల నుండి ఒక తంతు పునరావృతమవుతూ వస్తోంది. గ్రామ స్థాయి ఎన్నికలు వచ్చాయంటే, గ్రామ ప్రజలు, చోట లీడర్లు, వర్గాలు, వాదాలు ఒక్క అభ్యర్థి కోసం ఎగబడి, పోరాడి ఆయన్ను గెలిపించేందుకు శత్రుత్వం వరకు వెళ్లెస్తున్నారు. కానీ ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకే అభివృద్ధి అనే పేరుతో విజేత అభ్యర్థి నేరుగా అధికార పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇది గతకాలం నుండి చూస్తున్న అసలు వాస్తవం. ఈ నేపథ్యంలో ఇప్పటి ఓటరు మనసులో ఒక పెద్ద ప్రశ్న మెలికలు తిరుగుతుంది. మనం ఎందుకు శత్రుత్వం చేసుకోవాలి? ఎవరినైనా గెలిపించినా చివరకు అధికార పార్టీలోకే వెళ్ళిపోతే...మనం ఎందుకు రగడ పడాలి? ఈ సందిగ్దంలో ఉన్నారు ఓటర్లు...మండలంలోని 39 గ్రామ పంచాయతీల్లో ఇదే చర్చ ఎవరిని గెలిపించినా, ఆ వ్యక్తి ఎన్నికల అనంతరం అధికార పార్టీలో చేరతారని ఓటర్ల నమ్మకం 100 శాతంగా ఉంది. అందుకే ఇప్పుడు ఓటర్లు ఇలా ఆలోచిస్తున్నారు. అవసరం లేని శత్రుత్వం కంటే సైలెంట్‌గా ఉంటే మంచిదని, లేదా నేరుగా అధికార పార్టీ అభ్యర్థికే మద్దతిస్తే మన గ్రామానికి పనులు త్వరగా జరిగే అవకాశం ఉంటుందని, శత్రుత్వాలకు కేసులకు, గొడవలకు, కొట్లాటలకు, దాడులకు దూరంగా ఉన్నట్లు అవుతుందని వాస్తవ దృశ్యం ఏమంటోంది?

ప్రతిపక్ష పార్టీల నుండి గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు కూడా చివరికి అభివృద్ధి పేరుతో అధికార పార్టీకే చేరుతున్నారు. ఈ నేపథ్యంలో ఏ పార్టీ తరుపున గెలిచినా, చివరికి మెజార్టీ సర్పంచ్‌లు అధికార పార్టీకే చేరే అవకాశం ఉండడం ఓటర్లకు స్పష్టంగా కనిపిస్తుంది. అప్పుడు పాత గొడవలు, పోటీ సమయంలో జరిగిన వాగ్వాదాలు, వర్గ విభేదాలు..అన్ని పూర్తిగా వృథా అవుతాయ.ఇ అభ్యర్థులు, ఓటర్లు ఇప్పుడు ప్రశ్నించరకోవాల్సిన సమయం శత్రుత్వం అవసరమా అని ఆలోచనలతో ప్రతి గ్రామంలో ప్రతి సెంటర్లో ఇదే చర్చ జరుగుతుంది.

## న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ ప్రాంగణాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు గౌరవమర్యాదలు తీసుకవచ్చే విధంగా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని, రౌడీ షీటర్ల పట్ల మేతక ధోరణితో వ్యవహరించవద్దని. ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని సీపీ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివర సీపీ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏ. ఎస్పీ శుభం ప్రకాష్, ఇన్స్ స్పెక్టర్ రమేష్ తో పాటు ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆత్మవిశ్వాసమే ఆయుధం



దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన సమావేశం జరిగింది

వివరాలు మెయిన్‌లో...

# మొదటి విడుత ఏకగ్రీవం ఏడుగురు సర్పంచ్‌లు

## మొదటి విడుత విత్‌డ్రాలు,రెండవ విడుత స్క్రూటిన్ని పూర్తి
## కొనసాగుతున్న మూడవ విడుత నామినేషన్ల పర్వం

**ప్రజాపక్షం / భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో గ్రామ పంచాయితి ఎన్నికల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది.అందులో భాగాంగా జిల్లాలో మూడు విడుతలుగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం,రేగొండ,కొత్తపల్లి గోరి,మొగుళ్లపల్లి మండలాలకు మొదటి విడుతలో 82 గ్రామ పంచాయితులు,712 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.అందులో మొదటి విడుత నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేసుకొని విత్‌డ్రాలు పూర్తి చేశారు. అందులో భాగంగా గణపురం మండలం బుద్దారం గ్రామ పంచాయితి విడిదినేని శ్రీలత అశోక్ ,రేగొండ,గొరి కొత్తపల్లి, మండల్లో గూడెప్పల్లి కొలుగూరి రాజేశ్వర రావు,రేపాక గుళ్ల స్వప్న తిరుపతి,,,బాలయ్యపల్లి తొట్ల తిరుపతి, చెంచుపల్లి జెల్లా రాముల్లు,మొగుళ్లపల్లి మండలం బద్దంపల్లి బద్దం రామిరెడ్డి ,గుడిపాహడ్ కుమ్మరి సాంబయ్యలు మొత్తం మొదటి విడుతలో 7 గురు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.









2వ విడుతలో భూపాలపల్లి,చిట్యాల,పలిమెల మండలాల్లో నామినేషన్ ప్రక్రియ పూర్తయి స్క్రూట్ని నిర్వహణ పూర్తి చేశారు.నాలుగు మండలాల్లో 85 గ్రామపంచాయితిలకు 694 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.అదే విధంగా మూడవ విడుతలో కాటారం మల్హార్,మహ ముత్తారం,మహదేవ్ పూర్ మండల్లో నామినేషన్లు కొనసాగుతున్నాయి.మొత్తంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయితి ఎన్నికల నిర్వహణ కొనసాగుతుంది.ఇదీలా ఉంటే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వగ్రామమైన గణపురం మండలం బుద్దారం గ్రామపంచాయితి ఏకగ్రీవం కావటం కొసమెరుపు.

## దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

తహసీల్దార్ కోమి



**ప్రజాపక్షం / వేలేరు :** దివ్యాంగులు ఎంతో మంది ఆత్మవిశ్వాసంతో ఉన్నత ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో ఆదర్శంగా జీవిస్తున్నారని వారిజీవితాలను ఆదర్శంగా తీసుకొని మనోధైర్యంతో ముందడుగు వేయాలని వేలేరు మండలతహాశీల్దార్ హెచ్ కోమి,మండల విద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి అన్నారు.బుధవారం వేలేరు మండలకేంద్రం లోని జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయురాలు జి స్నేహలత ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవం సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅథిథిలుగా హాజరై మాట్లాడారు.ప్రపంచ దివ్యాగుల దినోత్సవం సంధర్భంగా దివ్యాంగులు రాజకీయ,ఆర్థిక,సామాజిక సాంస్కృతిక పరంగా దివ్యాంగుల ఎదుగుదలకు ప్రోత్సహించడమేకాకుండా దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యతాపాఠవాలు ప్రదర్శించే వారిని ప్రోత్సహించి వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉండేవిధంగా ప్రోత్సహించాలని అలాగే సమాజంలోని ప్రతిఒక్కరూ వారి ఎదుగుదలకు సహరించాలని కోరుతూ వివిధ సాంస్కృతికార్యక్రమాలతో పాటుగా క్రీడానైపుణ్యాలలో ప్రతిభాపాఠవాలను ప్రదర్శించిన వారికి ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో మండలవిద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి,పాఠశాల ఇంచార్జ్ వీరయ్య,స్నేహలత,గడమల్ల మొగిళి,ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నా రు.

## శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** పోతిరెడ్డి పల్లి హౌసింగ్ బోర్డు శ్రీ సీతారామ శివ అంజనేయ హరి హరి క్షేత్రం నుండి గడ్డం రవికుమార్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్యామ్ గురుస్వామి, సమక్షంలో ఇరుముడి కట్టు కొని శబరిమల అయ్యప్ప స్వాములు బయలు దేరారు. ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ సహా కార్యదర్శి, శ్రీకాంత్,పాప రాజ్,యాదవ్, గడ్డం పాండు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ధర్నాకు తరలిన జర్నలిస్టు నాయకులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జర్నలిస్టుల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధవారం హనుమకొండ జిల్లా నుండి భారీగా జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఉదయం 7 గంటలకు హనుమకొండ హరిత కాకతీయ హోటల్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హనుమకొండ జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి,పిన్నా శివకుమార్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,నార్లగిరి యాదగిరి,జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం,ముదిగిరి ఓదెలు,వలిశెట్టి సుధాకర్,కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా,శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.




# పశువుల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:**పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మామునూరు వెంటర్నరీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకంలో భాగంగా మామునూరు వెటర్నరీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పశువుల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పాడి పశువులకు వ్యాధులు సోకితే పాల దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులకు పశువులకు సంబంధించిన వ్యాధుల నివారణ వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఉచిత పశువైద్య చికిత్స శిబిరం రైతులకు గొప్ప చేయూతగా నిలిచిందని అన్నారు. పశుసంవర్ధక శాఖ వరంగల్, కారస్ సంస్థలు ఈ కార్యక్రమానికి కీలక సహకారం అందించాయని తెలిపారు. ఈ శిభిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయని, 40 ఆవులు, 75 గేదెలు, 105 మేకలు, గొర్రెలు, 20 కోళ్లకు వైద్యం చేయడం జరిగిందని అన్నారు. శిభిరంలో నట్టల నివారణ మందులు, గర్భ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా అందించారు. పశువులలో అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, జనన సంబంధిత సమస్యలు, గాయాలు, సంక్రమణ వ్యాధుల వంటి అనేక సమస్యలకు నిపుణులు సమర్థవంతమైన సేవలు అందించారు. గేదెలల్లో రిల్లా ఆపరేషన్లు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శస్త్ర చికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ సమర్థవంతమైన పరిష్కారం అందించారు. ఉచిత వైద్య శిభిరంలో మామునూరు పశువైద్య కళాశాల ఫైనల్ ఇయర్ 31 మంది విద్యార్థులు కళాశాల ఫైనల్ ఇయర్ 31 మంది విద్యార్థులు పాల్గొని ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారని తెలిపారు. డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ శృతి, డాక్టర్ సాగి రాజు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు, పాల్గొన్నారు.

# అమరుడు శ్రీకాంతచారికి ఘన నివాళి

గవిచర్లలో మలిదశ ఉద్యమకారుడి 16వ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం /సంగెం :**తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు, ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి 16వ వర్ధంతి సందర్భంగా సంగెం మండలం గవిచర్ల గ్రామంలో నివాళులర్పించారు. గ్రామ శివారులోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతచారి చేసిన త్యాగం వెలకట్టలేనిదని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, గవిచర్ల మాజీ సర్పంచ్ రామశ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ చెన్నూరు యాకయ్య, ఉద్యమకారులు భాషిపాక భాస్కర్, తాటికాయల రమేష్, ఎల్దొండ సుమన్, వేల్పుల హరీష్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే, అమరవీరుల కుటుంబ సభ్యులు ముడిదేనీ శ్రీనివాస్, భాషిపాక ఉప్పలయ్య సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.

# ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రామప్ప జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ కి సంబంధించిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న 12 మంది విద్యార్థులు ఇటీవల జరిగిన ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ ర్యాలీలో ఉద్యోగాలు సాధించారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల డైరెక్టర్ ఐలి కర్ణాకర్ గౌడ్ ,ఆధ్వర్యంలో ములుగు రోడ్డు నుండి యూనివర్సిటీ క్రాస్ వరకు 800 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పిన్నవయసులోనే భారతదేశానికి సేవ చేయాలని కృతనిశ్చయంతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పూలదండలతో, శాలువాతో సత్కరించి ఓపెన్ టాప్ వాహనంలో ఊరేగించారు.ఈ స్ఫూర్తితో మరింత మంది విద్యార్థులు ముందుకు రావాలని డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ గౌడ్ ఆకాంక్షించారు. కొన్ని వందల మంది విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత రామప్ప డిఫెన్స్ జూనియర్ కళాశాలదని తెలియజేశారు. ప్రతి సంవత్సరం కనీసం 100 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తూ, ఇప్పటి వరకు 1150 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది యువత ఇండియన్ ఆర్మీ, నేవీ ,ఎయిర్ఫోర్స్ లో ఉద్యోగాలు ఎలక్షంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు .భారతదేశానికి సేవ చేయాలని ఉన్న యువత తప్పకుండా రామప్ప డిఫెన్స్ కళాశాలలో చేరితే విజయానికి చేరువైనట్లే అని కొనియాడారు.అత్యుత్తమ ఉపాధ్యాయులు ఆర్మీ నేవీలో పనిచేసిన అనుభవం కలిగిన ఫిజికల్ కోచ్ పర్యవేక్షణలో విద్యాభ్యాసం ఉంటుందని తెలియజేశారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు తమను తీర్చిదిద్దిన గురువులను ,కళాశాలను, ఫిజికల్ కోచ్ కమల్ ను కొనియాడారు. జాయిన్ ఇండియన్ ఆర్మీ జాయిన్ ఇండియన్ నేవీ జాయిన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్, మై ఫ్లాగ్ మై ప్రైడ్ నినాదాలతో విద్యార్థులు హుషారుగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కరుణాకర్ గౌడ్, అధ్యాపక బృందం ఫిజికల్ కోచ్ కమల్ ,అకాడమిక్ కోఆర్డినేటర్ వినోద్ ,వైస్ ప్రిన్సిపల్ తిరుపతి జోనల్ మేనేజర్ పూర్ణచందర్ తో పాటు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## బిజెపి నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం నర్సంపేట నియోజకవర్గానికి చెందిన మాజీ మండలాధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకుడు శ్రీరంగం శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయనకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, ఫోరం రాష్ట్ర కార్యదర్శి తోట సాంబయ్య, నాయకులు ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్, మోడెం రాజు, ఈదునూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ:**మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల మొదటి రోజున నెక్కొండ మండలంలో నామినేషన్‌ల ప్రక్రియ ఉత్సాహంగా సాగింది. మొత్తం 39 గ్రామ పంచాయతీలలో ఇప్పటి వరకు సాయిరెడ్డిపల్లి, రెడ్లవాడ, పత్తిపాక, నాగారం గ్రామాల్లో సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే నాగారం 9వ వార్డుకు ఒక వార్డు మెంబర్ అభ్యర్థి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మండలంలో మొత్తం 386 వార్డులు ఉండగా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ప్రజలకు సేవ చేయాలన్న తపనతో ముందుకు వస్తున్న అభ్యర్థుల వలన స్థానిక పాలన మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను నిజంగా పరిష్కరించగల నాయకత్వం ముందుకు రావడానికి ఈ ఎన్నికలు అనుకూలంగా మారతాయని ప్రజాపక్షం భావిస్తుంది.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ ఎంపిటిసి చిర్ర ఉపేంద్ర, పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల కేశవరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కర్ర ప్రవీణ్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు రాపోలు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీని వీడి బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్ర రవీందర్ రెడ్డి, దేవేందర్, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన: ఎఎస్ఐ

**ప్రజాపక్షం /వేలేరు :**ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ సైబర్ క్రైమ్ గూర్చి అవగాహన కలిగిఉండాలని ఎఎస్సై కిషన్ అన్నారు, బుధవారం వేలేరు మండలకేంద్రంలోని అండేద్కర్ చౌరస్తాలో ప్రయాణీకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్‌క్రైమ్ పట్ల ప్రతిఒక్కరూ అవగాహనకలిగిఉండాలని ఆన్‌లైన్‌లో వివిధరకాల మెసేజ్‌లతో ఆకట్టుకోవడమేకాకుండా,మరీఫోన్ చేసి మీఫోన్‌కు మెసేజ్ వచ్చింది ఓటిపి చెప్పండూ తెలుపాలని చెప్పడంతోనే క్షణాలలోనే మోయొక్క ఆర్థిక లావాదేవీలను బదిలీ చేస్తున్నారని ఇలాంటి మెసేజ్‌లు,ఫోన్‌లు లాంటివి వచ్చిన వెంటనే 108,1930 లాంటి వాటికి తక్షణమే ఫోన్ చేసి మీయొక్క వివరాలు తెలియజేసి మీయొక్క డబ్బులను రికవరీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్యాణీకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోనికి చేరికలు

**ప్రజాపక్షం/కొల్చారం:**కొల్చారం మండలం లోని అప్పాజీపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ యాదయ్య, ధనరాజ్, తిమ్మక్క పల్లి గోపాల్ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని బి ఆర్ ఎస్ పార్టీ తోనే అభివృద్ధి ఉన్నారు.
ఫోటో: తాసిల్దార్ దత్తారెడ్డి

## ప్రచార వాహనాలకు అనుమతి తప్పనిసరి: తహసీల్దార్ దత్తారెడ్డి

**పక్షం/రేగోడ్:**గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారానికి అనుమతి తప్పనిసరి గా అనుమతి తీసకొవలని తాసిల్దార్ దత్తారెడ్డి బుధవారం అన్నారు ఆటో జీబు కారు గుర్తులతో ప్రచారం చేస్తే సీజ్ చేస్తామని అన్నారు అనుమతి తీసకొని ప్రచారంకు వాడుకోవచ్చుని అన్నారు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు ప్రచారం చేయాలని అన్నారు

## టిపిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌ని కలసిన మోచి సంఘం నాయకుడు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మోచి సంఘం సమన్యల పరిష్కారం, కమిటీ హాల్ నిర్మాణం కోసం సహాయం చేయాలని టీపీసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి రవిదాస్ మోచి సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మార్కుంది సంగారెడ్డి జిల్లా టౌన్ ప్రసిడెంట్ కనేరి సీతారాం ఆద్వర్యంలో జగ్గారెడ్డిని ఇంటి వద్ద కలిసి రవిదాస్ మోచి సంఘం వారి తమ యొక్క లేటర్ ప్యాడ్ ద్వార రవిదాస్ మోచి సంఘం సభ్యులు తమ సమస్యల పరిష్కారానికి విన్నవించడం జరిగింది. ,వీరు కమిటీ హాల్ గురించి తూర్పు జయ ప్రకాశ్‌రెడ్డితో చర్చించారు. జగ్గారెడ్డి సానుకూలంగా కమిటీ హాల్ స్థలం ఇవ్వడానికి సుముఖం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నాయకులు ,సంగారెడ్డి పట్టణ నాయకులు , రమేష్ ,దేవరాజ్, ఉమా శంకర్, పులి , సుభాష రాజు, బాలరాజ్, శ్రీను చిన్ని మనోహర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/కొల్చారం:**మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్ తల్లి భాగమ్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి బుధవారం కొల్చారం గ్రామానికి చేరుకుని రాజగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అదైర్య పడొద్దని భరోసా కల్పించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సంతోష్, మాజీ ఎంపీపీ కాశినాథ్, నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, దుర్గ ప్రసాద్ గౌడ్, ఆశన్న గారి అంజయ్య, నాగరాజు, పాంద్ర వెంకటేష్ షేకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ కలసిన దళిత నాయకులు



**ప్రజాపక్షం/నిజాంపేట్:**రోగుల సమస్యలపై అత్యవసరంగా గాంధీ హాస్పిటల్ సూపర్డెంట్ కలసిన దళిత నాయకులు, సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో బుధవారం రోజున గాంధీ హాస్పిటల్ సూపర్డెంట్ వాణి మేడం ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య మాట్లాడుతూ హాస్పటల్లోని రోగుల సమస్యల గురించి వివరించగా అందుకు ఆమె స్పందించి, రోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేస్తే సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూస్తామని కొన్ని మా దృష్టికి రాకపోయినా మీలాంటి వారి ద్వారా సమస్యలు మాకు దృష్టికి వస్తే శాఖా పరమైన వ్యవస్థను సరి చేసేందుకు మాకు అవకాశం ఉంటుందని తెలిపారు. రోగుల పట్ల పేషెంట్ పట్ల ఎప్పటికప్పుడు ట్రీట్మెంట్ అందించడానికి రెడీగా ఉన్నామని సూపర్డెంట్ వాణి తెలపడం జరిగింది. రోగులకు సమస్యలు రాకుండా వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. రోగులపట్ల డాక్టర్ గాని అటెండర్ గాని వాచ్మెన్ గాని ఉసురుగా ప్రవర్తిస్తే నా దృష్టికి తేవాలని తెలిపారు. ఏ డాక్టర్ అయినా అందుబాటులోనే ఉన్నాడని ఉంటారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపర్డెంట్, దళిత బహుజన ఫ్రంట్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**ప్రజాపక్షం/సంగారెడ్డి :**దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో విజయాలను సాధించాలని వాల జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. జిల్లా మహిళా ,శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో బుదవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని అప్పుడే వారు అనుకున్నది సాదించగలుతారన్నారు. అన్ని రంగాలలో దివ్యాంగుల సమాజంలోని వికాలాంగులకు ఎంత మాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుతూన్నారని పేర్కొన్నారు. దివ్యాంగుల సంతోషంగా సమాజానికి స్పూర్తి దాయకంగా ఉండాలని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో దివ్యాంగుల పిల్లల కోసం ఐఆర్పి సెంటర్ను ఏర్పాటు చేశామని ,అన్ని వసతులతో తీర్చి దిద్దుతున్నామని వివరించారు. ఎస్మెచ్ఈ ద్వారా పీడబ్లుడి గ్రూప్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని అన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం దిగ్గులర్గా ప్రతి క్వార్టర్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిడబ్ల్యూ కు సూచించారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాగుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఆయా క్రీడలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలకు వెయ్యి రూపాలయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అంతకు ముందు దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టి కి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు ఓ లలిత కుమారి ,లీగల్ సర్వీసెస్, ఆథారిటీ సెక్రటరీ సౌజన్య సిడిపిఓలు ,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రవీణ్ ,జుబేదా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందిగా నమోదు

### అభ్యర్థులు వారి ప్రతినిధులతో ఆయా తేదీలలో ప్రచార ఖర్చులతో రికార్డులతో హాజరు కావాలి

### జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేష్

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**ఎన్నికల ప్రచార ఖర్చులను పోటీ చేసే అభ్యర్తులు పకడ్బందీగా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నిక వ్యయ పరిశీలకులు రాకేష్ సూచించారు. ఎన్నికల సంఘం నిబందనల మేరకు అభ్యర్థులు ,వారి ప్రతినిదులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకులు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. 2011 జనాబా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామ పంచాయతీ లలో సర్పంచ్ అభ్యర్థి గరిష్ట వ్యయ పరిమితి రెండు లక్షల 50 వేల కాగా వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని తెలిపారు. 5వేల లోపు జనాబా గల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయ పరిమితి 1.5 లక్షలు , వార్డు మెంబర్ కు 30 వేలు మాత్రమేనని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసీల్దార్ దగ్గర అనుమతి పొందాలని తెలిపారు. అనుమతి లేకుండా వినియోగించట్లయితే ఎన్నికల నిమయ నిబందనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబందించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని తెలిపారు . మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న సంగారెడ్డి, కంది , కొండాపూర్ , సదాశివపేట, పటాన్చెరు , గుమ్మడిదల, హత్నూర మండలాలకు సంబందించి డిసెంబర్ 4న మొదటి విడత డిసెంబర్ 6న రెండవవిడత, ,డిసెంబర్ 9న మూడవ విడతగా మూడుసార్లు అభ్యర్తుల ఖర్చుల లెక్కలని పరిశీలిస్తారని ఆయా తేదీలలో సంబందిత మండల పరిషత్ అధికారి కార్యాలయంల ఉదయం 10 నుండి 5 గంటల మద్య పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరు కాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజీయిషి లేనట్లయితే ఎన్నికల నియమ నిబందనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు సంబందిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదిలలో తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.

## సర్పంచ్ బరిలో 46 మంది 6 వార్డులు ఏకగ్రీవం గుర్తుల కేటాయింపులో ఆలస్యం

### మండల పరిషత్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున సభ్యులు ఆవేదన వ్యక్తం చేశార్డు



**ప్రజాపక్షం/రేగోడ్:**మెదక్ జిల్లా రేగోడ్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొదటి విడత ఉపసంహరణ ముగియడంతో రేగోడ్ మండలంలో 18 గ్రామ పంచాయతీలో గాను 46 మంది బరిలో ఉన్నారు .152 వార్డులకు గాను 313 మంది బరిలో ఉన్నారు జగ్యిరాల పోచారం ఒక్కోవాడు ఏకగ్రీవం ఏకగ్రీవం కాగా తిమ్మాపురం రెండు వెంకటాపురం రెండు వాడులు ఏకగ్రీవమయ్యాయి ఉపసంహారణ మధ్యాహ్నం 3 గంటల వరకే ముగిసిన ప్పటికీ ఐదు గంటల వరకు గుర్తుల కోసం మండల పరిషత్ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు గుర్తుల కోసం మండల పరిషత్ కార్యాలయం వద్ద పడికాపులు కాస్తు ఆవేదన వ్యక్తం చేశారు

## భాదిత కుటుంబ సభ్యులకు పరామర్శ

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** భాదిత కుటుంబ సభ్యులను సంగారెడ్డి నియోకవర్గ సభ్యులు చింతా ప్రభాకర్ పరామార్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. సంగారెడ్డి పట్టణంలోని 24 వార్డు ఎంఐఎం మాజీ కౌన్సిలర్ అజ్జు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంగళవారం వారి నివాసం వెళ్లి పరామర్శించారు. అనంతరం మాజీ ఎఎంఐ డైరెక్టర్ పరుశురాం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గుడుపల్లి గ్రామాలోని వారి కుటుంబ సభ్యులను కలసి వారికి దైర్యం చెప్పారు. కార్యక్రమంలో సంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పేరమళ్ల నర్సింలు పార్టీ నాయకులు జివి శ్రీనివాస్ అజ్జు, అంజనేయులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి నామినేషన్ సెంటర్ సందర్శన

### సంగారెడ్డి డిఎస్పి సత్తయ్యా



**ప్రజాపక్షం/ మునిపల్లి :**గ్రామ పంచాయతీ ఎలక్షన్ నామినేషన్ సెంటర్‌ను సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డిఎస్పిమాట్లాడుతూ మండలంలోని రౌడీ షీటర్లను ,ట్రబుల్ మంగర్లను 120 మందికి పైగా ఎమ్మార్వో మునిపల్లి ముందు బైండ్ ఓవర్ చేసినారు. ఇంకా ఎలక్షన్ అయిపోయేంత వరు ఎవరైనా అలజడ్లను ,షేక్ వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని డిఎస్పితెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ పి వెంట కొండాపూర్ , సర్కిల్, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, నాయక్ ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్నట్లు ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర ఈసీ మెంబర్ ఏటా వీరభద్రరస్వామి, చిట్యాల ఐజేయూ ఇంఛార్జి రవితేజ, గణపురం ఐజేయూ ఇంచార్జి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడం కోసమే ప్రభుత్వం ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసామని ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర పలుకుతూ సన్న రకానికి రూపాయలు 2,38900,దొడ్డు రకానికి 2,36900 చెల్లిస్తూ బోనస్ 500 ఇస్తుందని తెలిపారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని ఆర్థికంగా బలపడాలని తెలిపారు.

### ఆత్మవిశ్వాసమే ఆయుధంగా..

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** వైకల్యం శరీరానికి కాని మనసుకు కాదని మండలవిద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఐఈఆర్‌పి నరేష్, ఉపాధ్యాయులు తిరుపతి ,రాజిరెడ్డి, మహేష్, కళ్యాణి,సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై వైకల్యం కలిగినవారిలోని నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తే రాణిస్తారని దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని,వైకల్యం శరీరానికే కాని మనసుకు కాదని అన్నారు.శారీరక వైకల్యం కలిగిన వారిని ప్రోత్సహిస్తే అందరిలా ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని అన్నారు. వైకల్యం అభివృద్ధికి అడ్డు రాదని పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నతంగా ఎదగవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి భవన నిర్మాణంలో జాప్యం తగదు

### కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఆసుపత్రి భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉన్న ప్రాంతాలపై కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీఓకు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతీ రాజ్, టీజీఈడబ్ల్యూఐడీసీ, ప్రణాళిక శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న పనులు, పురోగతి, నిధుల వినియోగం, భౌతిక ప్రగతి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాలల్లో రూ.75 లక్షల వ్యయంతో చేపడుతున్న అదనపు తరగతి గదుల భవనం త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. ఈ భవనం చాలా కాలంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోందని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే కృటికల్ కేర్ కేంద్రాన్ని జనవరి నెలలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబూరావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిలో పటిష్ట పర్యవేక్షణ ఉండాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**ఎన్నికల నియమావళిలో పటిష్ట పర్యవేక్షణ ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు ఫణీంద్రరెడ్డి అన్నారు.బుధవారం పంచాయితీ ఎన్నికలలో భాగంగా నిర్వహిస్తున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఫణీద్రరెడ్డి పరిశీలించారు. మహాదేవపూర్, మండలంలోని ఎల్కేశ్వరం,అంబట్పల్లి,పలిమెల మండలకేంద్రంతో పాటు సర్వాయిపేట గ్రామాల్లోని నామినేషన్ల కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పంచాయితీ సర్పంచ్,వార్డు సభ్యుల నుండి నామినేషన్ పత్రాలను స్వీకరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహిచేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకవాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.నామినేషన్ కేంద్రాల్లో సౌకర్యాలు నామినేషన్ స్వీకరణ విధానాన్ని సమీక్షించారు.ఆర్ఓఆర్ నామినేషన్ పత్రాల పరిశీలన,రికార్డుల నిర్వహణ,నమోదు అభ్యర్థులకు అదించే మార్గదర్శకాలు అడిగి తెలుసుకున్నారు.ఎంపిడిఓ,తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా ఎఫ్ఎస్‌టి,బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని, స్వాధీనం చేసుకున్న వస్తువులు, సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రనాథ్,పంచాయితీ అధికారి భవాని,ఉపాధిహామి ఏపిఓ సునీత పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**ప్రజాపక్షం/గణపురం:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను మండల విద్యాశాఖాధికారి అఫ్రోజ్ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. గణపురం మండలంలోని వివిధ పాఠశాలలు, గ్రామాల నుండి వచ్చిన వివిధ రకాలైన దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు ఆటలపోటీలు, చిత్రలేఖనం, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ధర్మారావుపేటకాంప్లెక్స్ప్రధానోపాధ్యాయులు గోసుకుల వీరన్న మాట్లాడుతూ దివ్యాంగులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సరియైన తర్ఫీదునిస్తూ, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లయితే జీవితంలో చాలా గొప్ప స్థాయికి ఎదుగుతారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాశిగంటి సురేందర్, ఐఈఆర్పి దోమకుంట్ల జ్యోతి దివ్యాంగులైన విద్యార్థుల లక్షణాల గురించి వివరిస్తూ ప్రభుత్వం అందించే సదుపాయాల గురించి తెలియజేశారు. ఉపాధ్యాయులు కుమారస్వామి, శ్రీధర్, జలేందర్, చంద్రమౌళి, అనిత, సిఆర్పి లు సతీష్, రాజేష్, మెసెంజర్ శంకర్ తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా చల్ల రమణ



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మహాదేవపూర్ సర్పంచ్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా చల్ల రమణ తిరుపతి రెడ్డి పేరు ప్రకటించినట్లు గ్రామంలో చర్చలు సాగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థులుగా గుడాల అరుణ శ్రీనివాస్,హసీనాబానో అక్బర్ ఖాన్ సర్పంచ్ బరిలో ఉండడానికి ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి చల్ల రమణ తిరుపతి రెడ్డి పేరు ప్రకటించారని చర్చలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో మండలకేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా తమకే రాష్ట్ర మంత్రి ఆశీర్వాలు ఉన్నాయని అటు గుడాల అరుణశ్రీనివాస్,ఇటు హసీనాబానో అక్బర్ ఖాన్ తమతమ సమీకరణాలతోప్రచారం చేసుకుంటున్నారు.ఇదిలా ఉంటే మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగాచల్ల రమణతిరుపతి రెడ్డి పేరు తెలపైకి రావడం విశేషం.పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ ఎంపిటిసిగా గతంలో ఉన్న అనుభవంతో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వాదంతో గ్రామస్థునిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వారి సహాయ సహకారాలతో గెలుపొంది గ్రామ అభివృద్ధి తోపాటు గ్రామ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నామినేషన్ వేయడానికి ముహూర్తం ఖరారు చేస్తున్నట్లు సమాచారం.

## కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ



**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గొడ్డే సాయిబాబు వరలక్ష్మి దంపతులు బుధవారం పేరూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖల్ చేశారు. పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గొడ్డే వరలక్ష్మి నామినేషన్ వేసిన సందర్భంగా రాంపురం గ్రామం నుండి పేరూరు సెంటర్ వరకు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి బుధవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గొడ్డే వరలక్ష్మి నామినేషన్ వేశారు. అదేవిధంగా 9 మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున గొడ్డె వరలక్ష్మి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని ఆమెను పేరూరు గ్రామ పంచాయతీ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత నాగారం మాజీ సర్పంచ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామ రాజు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, నాగారం మాజీసర్పంచ్ పల్లడి ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారం సర్వేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగా రమేష్, గుడివాడ సత్యానారాయణ, బొల్లె వెంకన్న, పోలూరి వేణు పాల్గొన్నారు.

## జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రొఫసర్ జయశంకర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన కార్యక్ర మంలో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్అయిలిమారుతి పాల్గొని మానసిక వికలాంగుల స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఆ పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జయశంకర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గుర్తించి అయిలి మారుతీని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంకిర్త్, డిడబ్ల్యుఓ మల్లే శ్వరి, జిల్లా వైద్యశాఖ అధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి బాటలు వేసిన ఆదినారాయణ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పంబాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మొగిలి శెట్టి ఆదినారాయణ గ్రామ అభివృద్ధికి నిరంతరం బాటలు వేసిన నిత్య శ్రామికుడు అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు కొనియాడారు. బుధవారం భూపాలపల్లి మండలం అంబాపూర్ మాజీ సర్పంచ్ స్వర్గీయ మొగిలిశెట్టి ఆదినారాయణ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ముఖ్య నాయ కులతో కలిసి హాజరై, విగ్రహావి ష్కరణ చేశారు. అనంతరం ఆదినారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆదినారాయణ ఇరవై ఏళ్ల సుదీర్ఘకాలం పాటు పంబాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రజాసేవకు పునీతుడైన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే కొనియాడారు. పంబాపూర్ గ్రామాభివృద్ధికి బాటలు వేసిన నిరంతర శ్రామికుడు ఆదినారాయణ అని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణం కారల్ మార్క్స్ కాలనీ లోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో 11వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే జీఎస్సార్ అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. పూజారులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నేడు ఎన్నికల ఖర్చుల వివరణ కోసం సమావేశం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండలం లోని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు, మండలంలోని బండ్లగూడెంగ్రామంలోనిగల, రైతు వేదికలో ఉదయం 10:30 కు హాజరుకావాలని ఎంపీడీవో శివ శంకర్ రెడ్డి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీ చేసే, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు, ఎన్నికల ఖర్చు వివరణ కోసం సమావేశం చేయనైందని, ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా, జిల్లా ఎన్నికల అధికారి జయ శ్రీ, హాజరవుతున్నారని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్, శ్రావణ్ కుమార్ పాల్గొంటారని వారు అన్నారు. అభ్యర్థులందరూ సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

# మొంథా తుపాన్ నష్టానికి తక్షణ సహాయం అందించాలి



**వరంగల్ ఎంపి కడియం కావ్య**

**ప్రజాపక్షం /హనుమకొండ :** వరంగల్ నగరంలో అక్టోబర్‌లో మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు, తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో జీరో అవర్‌లో గళమెత్తారు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివ నగర్, ఎన్ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగిపోయాయని ఎంపీ వివరించారు.పోతన రోడ్, భద్రకాళి–పాలిటెక్నిక్ రోడ్, ములుగు రోడ్, బొండివాగు, పోచమ్మమైదాన్ 80 అడుగుల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయని, కొన్నిచోట్ల రహదారులు నదులుగా మారాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఆ సమయంలో ఒక గర్భిణిని ట్రాక్టర్‌లో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారీ వర్షాల సమయంలో 1,200 మందిని 12 రిలీఫ్ క్యాంపులకు తరలించాల్సి వచ్చిందని ఎంపీ వెల్లడించారు. అమృత్–స్మార్ట్ సిటీల కింద చేపట్టిన డ్రైనేజీ పనులు 66 శాతం మాత్రమే పూర్తికావడంతో ఈ దుర్ఘటన మరింత పెరిగిందన్నారు. ఇది పూర్తిగా ప్రణాళికా వైఫల్యం అని వ్యాఖ్యానించారు.అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మార్చి 2026లోగా విడుదల చేయాలని, జీడబ్ల్యూఎంసీ మౌలిక వసతులపై ఉన్నత స్థాయి ఆడిట్ ఆదేశించాలని, రహదారి పునర్నిర్మాణానికి 100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.హెరిటేజ్, స్మార్ట్ సిటీ అయిన వరంగల్ ప్రతి సంవత్సరం వర్షాలతో విధ్వంసం కాకుండా, కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కార దిశగా మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ లో డిజిటల్ సేవల విస్తరణపై కేంద్ర దృష్టి సారించాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. 5జి సేవలు, పోస్టల్ సేవల డిజిటలీకరణ, డిజిటల్ సాక్షరత, సైబర్ భద్రతపై ఎంపీ వివరణ కోరారు. ఈ మేరకు జిల్లాలో 5జి సేవల విస్తరణ కోసం ఇప్పటి వరకు 209 బీటీఎస్ టవర్లు ఏర్పాటు చేసినట్లు కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. దీంతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా దేశవ్యాప్తంగా 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. పిఎండిజిఐఎస్ హెచ్‌ఏ పథకం కింద తెలంగాణలో 12.10 లక్షల మందికి పైగా డిజిటల్ శిక్షణ అందగా, వరంగల్ జిల్లాలో 43,382 మంది లబ్ధి పొందినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 6.39 కోట్ల మంది శిక్షణ పొంది, 4.39 లక్షల సీసీల ద్వారా ఈ కార్యక్రమం అమలైనట్లు కేంద్రం తెలిపింది. ప్రజల డిజిటల్ భద్రతను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కావ్య అన్నారు. వరంగల్ డిజిటల్ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించాలని ఎంపీ కోరారు.

## 6న అఖిల భారత ఫాసిస్ట్ వ్యతిరేక సదస్సు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దేశం నేడు సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఉందని, మోడీ పాలనలో కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాల కింద నలిగిపోతూ సిఏ ఏఎన్ ఆర్ సి విధానాలను తీసుకువచ్చి ప్రజల మధ్య మత విద్వేష పూరిత కార్యాచరణను తీసుకు వస్తున్నదని సామాజిక, ప్రజా విద్యార్థి,సంఘాలు అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక మార్గదర్శకం ప్రవేశపెట్టి మనస్మృతిని మను, మనువాద ఆలోచనలు నియమాలని వారు అనుకున్న ప్రకారం భారతదేశంలో అమలు చేస్తున్నదన్నారు. పేద ప్రజల్ని మత విద్వేషాలతో విభజిస్తూ పాలిస్తుంది కార్పొరేట్ ప్రపంచీకరణ విధానాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నదని, ఇలాంటి సందర్భంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, కావున ఈనెల డిసెంబర్ 6న హైదరాబాద్ ఎల్బీనగర్లో జరిగే అఖిలభారత ఫాసిస్ట్ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చార్వాక రాష్ట్ర అధ్యక్షులు సైంటిఫిక్ స్టడీ ఫోరం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు పిడిఎస్యు వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ , కుమారస్వామి (టీయూసీఐ హనుమకొండ కన్వీనర్), భారత్ బచావో నాయకులు ప్రవీణ్ కుమార్, గడ్డం శరత్(సిపియుఎస్ఐ),వరంగల్ జిల్లా కార్యదర్శి సంపత్‌కుమార్ (పిడిఎస్ యూ జిల్లా కమిటీ సభ్యులు)గురుమిళ్లరాజు (సామాజిక కార్యకర్త) మాట్లాడారు.

## దివ్యాంగులకు క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/జనగామ:** మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు క్రీడా పోటీలు పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమధికారి కోదండరాములు, పీడీ మెప్మా హర్షవర్ధన్, డీఆర్డీఏ డీపీఎం జ్యోతి కలిసి జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాల లోపు ఉన్న బాయ్స్, గర్ల్స్‌కు, 18 నుండి 54 సంవత్సరాలలోపు ఉన్న మహిళలు, పురుషులకు క్యారమ్, చెస్, జావెలిన్ త్రో, ఇతర పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సమితి జిల్లా కమిటి సభ్యులు ప్రభాకర్, నాయకులు సుమతి, కిషన్, కుమార్, రమేష్, సమ్మయ్య, మున్నావర్, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం అనేది శరీరానికి మాత్రమే మనసుకు కాదు

### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమేనని మనసుకు కాదని, దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ సివిల్, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ అఖిల, ఎస్పి సంకీర్త్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమపథకాలు అందిస్తోందని తెలిపారు. సదరం సర్టిఫికెట్లు జారీతో పాటు ‹భవితe కేంద్రాల ద్వారా విద్యా నైపుణ్యాభివృద్ధికి.కృషి చేస్తున్నామని అన్నారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో దివ్యాంగులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రశంసిస్తూ, శాఖల ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మీ అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి అని, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి న్యాయ సహకార సంస్థ ఛైర్మన్ అఖిల మాట్లాడుతూ, వైకల్యం ఉన్న అనేక మంది దివ్యాంగులు చిత్రకళ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారు. దివ్యాంగుల హక్కులకు సంబంధించి కోర్టుకు వచ్చే దివ్యాంగులకు న్యాయవాదిని ఏర్పాటు చేసి పూర్తి న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, దివ్యాంగులు డిజేబుల్ కాదని డిపెండబుల్ అన్నారు.దివ్యాంగులకు ప్రతిబంధ కాలు విజయానికి అడ్డంకులు కావని, టాలెంట్ విషయంలో దివ్యాంగులు ఇతరులకంటే ఏమాత్రం తీసిపోరని తెలిపారు. లోపాలను గుర్తు చేసుకుంటూఆగకుండ,అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలన్నారు.అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఆర్డిఓ బాలకృష్ణతెలిపారు.

## మెదక్‌లో సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** సీఐటీయూ రాష్ట్ర ఐదో మహాసభలు ఈనెల 7 నుంచి 9వరకు మెదక్ పట్టణంలో జరుగనున్నాయని, 7న బహిరంగ సభ నిర్వహిస్తున్నామనీ, ఆ సభలో జాతీయ నేతలు పాల్గొననున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు. బహిరంగ సభకు కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని సుందరయ్య భవన్ లో మహాసభలకు సంబంధించిన పోస్టర్ ను సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ మెట్టు రవి, బొల్లారపు సంపత్, ధరావత్ భాను నాయక్, జిల్లా నాయకులు మంద మల్లేశం, బోట్ల కుమార్ ఆవిష్కరించారు. రాగుల రమేష్ మాట్లాడుతూ మహాసభల ప్రారంభ రోజున మెదక్ పట్టణంలో బహిరంగసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు ముఖ్యవక్తగా సీఐటీయూ ఉమ్మడిరాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె. హేమలత, జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని చెప్పారు. మహాసభను అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ప్రారంభిస్తారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొత్తం కార్మిక వర్గానికి ఉచ్చు బిగించిందనీ, దీన్ని ప్రతిఘటించాల్సిన అవశ్యకత కార్మికవర్గం ముందున్నదని గుర్తుచేశారు. యాజమానుల, కార్పొరేట్ల గిరిసెల్లోకి లాభాల వరద పారించేందుకే లేబర్ కోడ్‌లను అమలుచేసిందని విమర్శించారు. కార్మిక హక్కులను తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమరశీల పోరాటాలకు కార్మికులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయకుండా తిరస్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య మాట్లాడుతూ మహాసభల్లో రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా భవిష్యత్ కార్యచరణను రూపొందించుకున్నట్లు తెలిపారు హనుమకొండ జిల్లా నుండి వివిధ యూనియన్లకు చెందిన 19మంది ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు.

## భవితసెంటర్లో న్యాయ విజ్ఞాన సదస్సు



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ బి ప్రతిమ ఆదేశానుసారం సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సుచరిత ఆధ్వర్యంలో భవిత సెంటర్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ దివ్యాంగులకు సరైన శిక్షణ ఉంటే గొప్ప స్థాయికి చేరుకోచ్చన్నారు. దివ్యాంగులకు న్యాయస్థానాలు అండగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శశి, ఎంఈవో, హెచ్ఎం శంకర్ రెడ్డి, డాక్టర్ లిఖిత, రవీందర్, దయామణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామ పంచాయితి ఎన్నికలను అధికారులు ప్రశాంతంగా నిర్వహించాలని జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పాలకుర్తి, చెన్నూరు, వల్మిడి ఎన్నికల క్లస్టర్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరిగే నామినేషన్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సహకరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకీరామ్‌రెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 13న నవోదయ ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** 2026–27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఈనెల 13వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించబడునని విద్యాలయ హెచ్‌ఎం పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

## సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేయాలన్నదే తపన

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ ప్రజలకు సేవ చేయాలన్నదే నా జీవిత లక్ష్యమని, అందుకే తన 24 ఏళ్ల అంగన్వాడి టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి బచ్చన్నపేట సర్పంచ్‌గా నామినేషన్ వేశానని అంగన్వాడి టీచర్ కర్రె కౌసల్య వెల్లడించారు. బుధవారం ఆమె మట్లాడుతూ బచ్చన్నపేటలో అంగన్వాడి కేంద్రంలో టీచర్గా జాయిన్ అయి 24 ఏళ్లు పూర్తయిందన్నారు. ప్రజా సమస్యలపట్ల ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని కావున తాను ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. తన రాజీనామా పత్రాన్ని జిల్ల కలెక్టర్‌కు సమర్పించి, అంగన్వాడి సూపర్‌వైజర్‌కు ఆ పత్రాన్ని అందించామన్నారు. ఉద్యోగాన్ని సైతం వదిలి సర్పంచ్ బరిలో నిలిచానని, ప్రజలు ఆశీర్వదించి తనను ఆదరించాలని కౌసల్య కోరారు.

## ఆకట్టుకున్న ర్యాలీ



**ప్రజాపక్షం/గణపురం:** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్తన్న సొంత మండలం, గణపురంలో ఎన్నికల వేడి పెరిగింది. సర్పంచ్ అభ్యర్థి కట్కూరి రాధిక శ్రీనివాసులు అధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం ర్యాలీ నిర్వహించారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ కొమురవెల్లి మల్లన్న నిజరూప దర్శనం నిలుపుదల



**ప్రజాపక్షం/కొమురవెల్లి:**కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవం సందర్భంగా స్వామి వారికి పంచరంగులతో అలంకరణ చేయుట వలన స్వామివారి భక్తులకు తేది.7.12.2025 రాత్రి 8:30 నుండి తేది.14.12.2025 ఉదయం ఆరు గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనము నిలుపుదల చేయడం జరిగినది.భక్తులు గమనించగలరు.భక్తులు ఉత్సవ విగ్రహాల దర్శనం కల్పించబడుతున్నది.తిరిగి 14వ తేది నుండి స్వామి వారి నిజరూప దర్శనం కల్పించబడుతుంది.

# మండలంలో వార్డు సభ్యులు,ఒక సర్పంచ్ ఏకగ్రీవం

**ప్రజాపక్షం/బెజ్జంకి:**స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని ఒక సర్పంచ్,38 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయినట్లు ఎంపిడివో ప్రవీణ్ బుధవారం తెలిపారు.నర్సింహులపల్లి 6,రాంసాగర్ 2,5,బెజ్జంకి క్రాసింగ్ 1,2,3,గుగ్గిళ్ల 6,8,తిమ్మాయిపల్లి 4,ముత్తన్నపేట 6,8,దాచారం 6,7,చీలాపేర్ 8,5,గుండారం 2,4,5,6,8,తలారివానిపల్లి 3,4,6,పోతారం 3,కల్లెపల్లి 5,10,చీలాపూర్ పల్లి 2,3,4,5,బెజ్జంకి 12,బేగంపేట 1,వీరాపూర్ 5 వార్డు సభ్యులతో పాటు నర్సింహులపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం అయినట్లు తెలిపారు.

# ఝాన్సిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింత సోమయ్య, చింత బిక్షమయ్య, మింతసాయి బిఆర్ఎస్ పార్టీని వీడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లయ్య, మాజీ ఎంపిటిసి జాకీర్, నాయకులు రసూల్, ఉమేష్, రవి, సురంజన్ రెడ్డి, పూర్ణ, సత్తయ్య, భాస్కర్, రాంరెడ్డి, సర్పంచ్ అభ్యర్థి చింత చంద్రయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం క్లస్టర్ పరిధిలో మందకొడిగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ సందర్భంగా బుధవారం తొలి రోజు కాళేశ్వరం గ్రామ పంచాయతీ క్లస్టర్ పరిధిలోని పలు గ్రామపంచాయతీల నుండి సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాల కోసం నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగగా సర్పంచ్,వార్డు సభ్యుల కోసం పలువురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కాళేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ కోసం ఇద్దరు అభ్యర్థులు,మెట్ పల్లి నుండి ఒకటి, ఎడపల్లి గ్రామ పంచాయతీ నుండి ముగ్గురు, కుదురుపల్లి నుండి ఒకరు నామినేషన్ వేశారు.వార్డు సభ్యుల అభ్యర్థులుగా కాళేశ్వరం 2, మెట్ పల్లి 1, ఎడపల్లి 8, కుదురుపల్లి 3 నామినేషన్లు స్వీకరించినట్లు రిటర్నింగ్ అధికారి పురుషోత్తం రెడ్డి తె లిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు కొనసాగనుండటంతో మిగిలిన రెండు రోజు ల్లో శుభ ముహూర్తం ప్రకారం అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో 'టాలీప్రైమ్'పై వర్క్‌షాప్




**ప్రజాపక్షం/కెయుక్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో టాలీప్రైమ్: క్వాన్సెప్టులు, ఫీచర్లు, ప్రాక్టికల్ వినియోగం అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 180 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సెషన్ విశ్వవిద్యాలయ సెమినార్ హాల్‌లో జరిగింది. టాలీప్రైమ్ అనేది ప్రపంచవ్యాప్తంగా 8 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న ప్రముఖ బిజినెస్ సాఫ్ట్‌వేర్. భారతదేశంలో అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో దాదాపు 80 శాతం మార్కెట్ షేర్‌ను కలిగి ఉంది.ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు టాలీప్రైమ్ సాఫ్ట్‌వేర్ యొక్క ముఖ్యమైన అంశాలు, వినియోగ విధానాలు, ప్రాక్టికల్ అప్లికేషన్ గురించి లోతుగా అవగాహన పొందారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి తోడ్పడేలా ఈ కార్యక్రమం రూపొందించబడింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అమర వేణి, ప్రొఫెసర్ రాజేందర్ కట్ల, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, ప్రొఫెసర్ వరలక్ష్మి, డీఎన్ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్, ప్రొఫెసర్ నరసింహ చారి, ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ సుబేదారి, డాక్టర్ ఫణీంద్ర కుమార్, పగతి రెడ్డి పాల్గొన్నారు.

# నామినేషన్లు దాఖలు



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం నుండి మూడవ విడత నామినేషన్ కన్నాయిగూడెం మండలంలో ప్రారంభం కాగా మండలంలోని తుపాకులగూడెం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పిరీలా స్వప్న సురేష్, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి బోట జ్యోతి నగేష్‌ల, బుధవారం రాజన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో రైతు వేదికలో సర్పంచ్ నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా హాజరై తుపాకులగూడెం నుండి దేవాదుల లక్ష్మీపురం నుండి కాంగ్రెస్ గ్రామ నాయకులు, మండల నాయ కులతో కలిసి కన్నాయిగూడెం రైతు వేదికలో ఎన్నికల సంఘ అధికారులకు సర్పంచ్ నామినేషన్‌పత్రాలు అందజేశారు. కన్నాయిగూడెం మండల మాజీ వైస్ ఎంపిపి బొల్లె భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొట్ల నగేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్‌కె యాకుబ్ పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు అగ్గ నారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు పాలకుర్తి శ్రీధర్, పీరిలా సురేష్, లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింగరావు, బిసి జేఏసి అధ్యక్షులు ముదురుకొల్లా బిక్షపతి, తుపాకులగూడెం, లక్ష్మీపురం గ్రామాల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ గ్రామనాయకులుయూత్ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలు సర్వత్రా ఆదర్శప్రాయం



**ప్రజాపక్షం/సంగెం:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మనకు ఆయుధంగా మారతాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నా రు. ఇందిరమ్మ పాలనను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. బుధవారం గీసుకొండ మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద గల ఎస్ఎస్ గార్డెన్ లో సంగెంగీసుకొండమండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో ఆయన గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని 109 మంది సర్పంచ్‌లను కాంగ్రెస్ కండువాలతో తన వద్దకు తీసుకురావాలని ఆదేశించారు. గెలిచి వచ్చిన వారి గ్రామాలను అభివృద్ధి చేయడానికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రూ.2 లక్షల రుణమాఫీ, వరికి రూ.500 బోనస్, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలను ప్రజలకు వివరించి, ఓట్లు అడగాలని దిశా నిర్దేశం చేశారు.

# రఘునాథపల్లిలో ఐదు జిపిలు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఐదు గ్రామాలలో సర్పంచ్‌ల స్థానాలకు ఒక్కో నామినేషన్ దాఖలు కాగా వారి నామినేషన్లు చెల్లుబాటు కావడంతో ఏకగ్రీవంగా వారి ఎన్నిక లాంఛనప్రాయమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో 1) రామన్నగూడెం సర్పంచ్ అభ్యర్థిగా వాకిటి అలివేలు, 2) వెల్డి సర్పంచ్ అభ్యర్థిగా సింగిరెడ్డి సునీత, 3) సోమయ్య కుంట తండా సర్పంచ్ అభ్యర్థిగా కేతావత్ ఈర్య నాయక్, 4) అయ్యవారి గూడెం సర్పంచ్ అభ్యర్థిగా పొర్సంది సునీత, 5) పడమటి గూడెం సర్పంచ్ అభ్యర్థిగా ఉడుముల బాల శౌరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో గ్రామ ప్రజలంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మలిదశ తెలంగాణకు తొలి విద్యార్థి అమరుడు శ్రీకాంతచారి

పల్లా సుందర్ రాంరెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని తెలంగాణ ఉద్యమంలో తొలి విద్యార్థి అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొని శ్రీకాంత చారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడానికి తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతచారి కుటుంబ సభ్యులు గోవిందమ్మ, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, బిక్షపతి, నర్సింహా, హన్మంతు, పరుశరాములు, యాదయ్య, అంజయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నిర్మల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాడబోయిన రాజు, వడ్లకొండ కుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ వివాహం చేసుకున్న దివ్యాంగులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/గణపురం:**ప్రపంచ వికలాంగుల దినోత్సంవ సంధర్భంగా ఆదర్శ వివాహం చేసుకున్న దంపతులకు బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్‌పిసిరి శెట్టి సంకీర్త్ జడ్జి అఖిల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో గణపురం మండలం పరశురాం పల్లి గ్రామానికి చెందిన జిట్ట బోయిన ప్రశాంత్ రమ, ఉడుత తిరుపతి లక్ష్మి దంపతులు ఉన్నారు. తమను సన్మానించిన ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి విద్యార్థి సైబర్ సారథి కావాలి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** డిజిటల్ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైబర్ సారథి కావాలని గోదావరిఖని ఒకటో పట్టణ ఎస్.ఐ.లు రమేష్, అనూషలు అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటి బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇండో అమెరికన్ స్కూల్‌లో వేర్వేరుగా మొదటి వారం కార్యక్రమానికి సంబంధించి సైబర్ నేరాలు, భద్రతా చట్టాలు, డిజిటల్ హైజీన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, తక్షణ ఫిర్యాదుపై అమలు, ప్రతిరోజూ ఎన్ని కాల్స్ అందుతున్నాయి, ఎంత డబ్బు నష్టం జరుగుతుంది, ఎఐ చాట్‌బాట్, ఎఐ ఏజెంట్ వినియోగం వంటి వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణకై సేఫ్టీ గైడ్‌లైన్స్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం వ్యాఖ్యలపై పోలీస్ స్టేషన్‌లో బిజెపి నాయకుల ఫిర్యాదు

**ప్రజాపక్షం/ముత్తారం:** గాంధీభవన్ లో నిర్వహించిన సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి హిందువులను అగౌరవించేలా మాట్లాడిన వాక్యాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి బిరుదు గట్టయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తోపాటు పెయ్యల కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి, హిందువులను అవమానపరిచే విధంగా హిందూ దేవతలపై సిఎం వ్యాఖ్యలు చేశారని అన్నారు. హిందూ మతస్తుల దేవ భక్తిని శంకిస్తూ అవమానకరంగా మాట్లాడి హిందూ భక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించి, హిందూ మనోభావాలను దెబ్బ తీసినందుకు సిఎంపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు నరసింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రామగుండం నుంచి పాల్గొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలోజెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మూడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఏకగ్రీవం

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని నాగారం సర్పంచుగా బెల్లంకొండ శ్రీదేవి,తోట గోపాయ్యపల్లి సర్పంచిగా దొబ్బల రమేష్,మైదుపల్లి సర్పంచిగా పంతంగి లక్ష్మ ణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి పోటీగా నామినేషన్ వేసిన వాళ్లంతా విత్ డ్రా చేసుకున్నారు.

## అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు మనోధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పనిచేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలో రిజర్వేషన్లు, వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, దివ్యాంగులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఉపయోగించుకుని న్యాయ సహాయం పొందాలని, ప్రతి దివ్యాంగులు సదరం క్యాంప్ హాజరై క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్లీ కృషి చేయాలని తెలిపారు.లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పట్టుదలతో ఉండాలని ఎవరికి తీసుపోకుండా మంచి నైపుణ్యంతో దివ్యాంగులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్, భాను ,అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపరింటెంట్ రాజయ్య, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ఎన్‌టిపిసి కృషి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి రామగుండంతెలంగాణ పవర్ ప్రాజెక్టు హెడ్‌వోపి సమావేశ మందిరంలో మానవ వనరుల శాఖ(సంక్షేమ విభాగం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఎన్‌టిపిసి ఈ.డి.(ఆర్‌అండ్‌టి) చందన్‌కుమార్ సమంత దీపం వెలిగించగా అధికారులు, ఉద్యోగులు ఎన్‌టిపిసి గీతాన్ని ఆలపించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. దివ్యాంగుల సంక్షేమానికి ఎన్‌టిపిసి చేపడ్తున్న పలు కార్యక్రమాల గురించి జీఎం(ఒఅండ్‌ఎం)లు మనీష్ ఆగర్వాల్, ముకుల్ రాయ్‌లు వివరించారు. ఈ విషయమై నిరంతరం ఎన్‌టిపిసి చేపడ్తున్న ప్రయత్నాలు, ఆలోచనల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి ,కోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు . పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ , గోగుల రాజిరెడ్డి ,డా.మంద భాస్కర్ యాదవ్ ,తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బోర్ల ధనంజయ్ , తీట్ల మల్లేశం ,ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గడ్డం లక్ష్మి ,పద్మ పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు బజరంగ్ సేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మల్యాల :** కొండగట్టు లో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు అండగా నిలబడి,చేయూత అందించడానికి ముత్యం పేట బజరంగ్ సేన యూత్ ముందుకొచ్చింది.బాధితులను ఆదుకునేందుకు బజరంగ్ సేన సభ్యులు సమకూర్చిన 10 వేల నగదును వారికి అందించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గత శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్నిప్రమాదంలో బొమ్మల దుకాణాలు పూర్తిగా కాలిపోవడం చాలా దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు.

బాధితులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో విష్ణువర్ధన్, భగవాన్, శ్రీనివాస్ రాజు, కార్తీక్ , నాగరాజ్,మధు,మనోజ్, రోహిత్, అఖిల్, రోహిత్,సాయితేజ, ప్రణయ్ ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యం పేట ఎన్నారై ఆపన్న హస్తం

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్యంపేట కొండగట్టులో జరిగిన అగ్నిప్రమాద సంఘటనలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు 15వేల నగదు బుధ వారం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు మర్రి మల్లేశం,సామల సతీష్, బాలే వంశీకృష్ణ, పంజాల మహేష్,పులి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిసి నాయకుల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా బీసీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామంటూ ప్రకటించి అమలు చేయకపోవడం పై బీసీ నాయకులు సీఎం సభకు వెళ్లకుండా పోత్కపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వారిలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్, యూత్ జనరల్ సెక్రటరీ చర్లపల్లి రాజు గౌడ్లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో తృతీయ స్థానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాష్ట్రస్థాయి ఉమెన్ టెన్నిస్ పోటీలలో పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు తృతీయ స్థానం సాధించింది. హైదరాబాదులోని మోహినాబాద్ ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్, రిసార్ట్‌లో నవంబర్ 28,29,30 తేదీల్లో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి,ఇంటర్ డిస్టిక్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ చాటిన పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు వివిధ జట్ల పై విజయం సాధించి సెమీఫైనల్ లో హైదరాబాద్ తో తలపడి ఓడిపోయి తృతీయ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన జట్టును పెద్దపల్లి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పల్ల సురేష్, దాసరి రమేష్, ఎస్కే ఇక్బాల్, ప్రణయ్, తిరుపతిలు అభినందించారు.

## దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని సింగరేణి ఆర్‌జి1 జీఎం కాలనీలోని కళా ప్రాంగణంలో వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేన్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను బుధవారం నిర్వహించారు. ఎస్వోటూ జీఎం చంద్రశేఖర్ పిల్లల పరుగు పందెం ఆటల పోటీలకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల దివ్యాంగుల్లో ఉత్సాహం పెరగడంతోపాటు వారిలో ఆత్మస్థైర్యం ఏర్పడుతుందన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మనోచైతన్య నిర్వాహకులు డి.కృష్ణకుమార్, ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరి అరెల్లి పోషం, అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్‌కుమార్, డివైపీఎం వేణు, అసోసియేషన్ కార్యదర్శి హన్మంతరావు, సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేష్, మనోచైతన్య బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.